సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
మంగళవారం | పేజీలు : 9 | 2 ఏప్రిల్ 2024

# ఈవీఎంల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( ఎప్రిల్ 01)ః పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ఇ.వి.ఎం. యంత్రాల పని తీరుపై సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్, జిల్లా లెవల్ మాస్టర్ ట్రైనర్స్‌కు సూచించారు. సోమవారం కలెక్టరెట్ సమావేశం హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశంలో మిగతా 3లో

# పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- త్రాగు నీటి సరఫరా పరిశీలనకు ప్రత్యేక అధికారుల నియామకం
- ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపకల్పన
- నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధర పై కొనుగోలు
- ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడ దెబ్బల నియంత్రణ చర్యలు చేపట్టాలి
- త్రాగునీటి సరఫరా, ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంత కుమారి


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01)ః రానున్న 2 నెలల పాటు పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా చేపట్టాలని, ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి వేసవి త్రాగునీటి సరఫరా ప్రణాళిక,ధాన్యం కొనుగోలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ... వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని సన్నద్ధంగా ఉన్నామని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించాలని ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగునీటి సరఫరా నిమిత్తం మిషన్ భగీరథ ద్వారా అందుబాటులో ఉన్న వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు మండల స్థాయిలో, గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని సి ఎస్ కలెక్టర్లకు సూచించారు. మిషన్ భగీరథ వ్యవస్థ, స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామస్థాయిలో రానున్న రెండు నెలలకు త్రాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలని సీఎస్ సూచించారు. అత్యవసర పరిస్థితులలో స్థానికంగా ఉన్న వ్యవసాయ మోటార్లను వినియోగించు కోవాలని సిఎస్ అధికారులకు సూచించారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షించాలని సీఎస్ పేర్కొన్నారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ జలాలు తగ్గి పోతున్నాయని, పట్టణాలు, నగరాలలో, గ్రామీణ ప్రాంతాలలో సైతం ట్యాంకర్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని, ట్యాంకర్ బుక్ చేసిన వెంటనే సకాలంలో సరఫరా చేసే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు జరుగుతున్న నేపథ్యంలో అవసరమైన మిగతా 3లో

### పోస్టల్ బ్యాలెట్ కోసం

# దరఖాస్తు చేసుకోండి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 01) : పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి, దానిని వినియోగించదల్చిన వారు ఈ నెల (ఏప్రిల్) 20వ తేదీ లోపు నిర్ణీత ఫారం-12(డి) పూరించి సంబంధిత శాఖల నోడల్ అధికా రుల ద్వారా నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులకు అందజేయాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అత్యవసర సేవల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ శశాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ ద్వారా మీడియా పాసులు కలిగిన జర్నలిస్టులకు కూడా ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ వెసులుబాటు కల్పించిందని అన్నారు. అయితే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుపడని వారు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకునేలా చూడాలని నోడల్ అధికారులకు సూచించారు. ఏప్రిల్ 20వ తేదీ లోపు సమర్పించే ఫారం -12(డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి నుండి, లేదా ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి కూడా పొందవచ్చని, ఎలక్షన్ కమిషన్ పోర్టల్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. మిగతా 3లో

### ఓటర్ సందేహాల నివృత్తికి , ఫిర్యాదులకు

# టోల్ ఫ్రీ నంబర్ 1950

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 01)ః భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో లోక్ సభ ఎన్నికల సందర్భంగ ఓటర్ వివరాల కొరకై కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటరీ నియోజక వర్గ ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది, పోలింగ్ స్టేషన్ ల నెంబర్‌లు కూడా అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లాలోని ప్రజలు లోక్ సభ ఎన్నికలకు సంబంధించి ఓటర్ వివరాలు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఫారం 6, 7, 8 గూర్చి సంక్లిప్త సమాచారం, ఓటర్ ఐ డి వివరములు పోలింగ్ స్టేషన్ వివరములు ఎపిక్ కార్డు వివరములు ఏఆర్ఓ, ఇఆర్ఓ/బిఎల్ఓ సూపర్వైజర్స్/బిఎల్ఓ తదితర వివరాలు తెలుసుకోవచ్చున్నారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# చేవెళ్ల ఎంపీ సీటును కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలి

- చేవెళ్ల అసెంబ్లీలో 33 వేల మెజారిటీ టార్గెట్
- కండువా కప్పుకుని పార్టీకి మోసం చేయొద్దు : మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- చేవెళ్ల ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలి : ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్
- కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి : ఎమ్మెల్యే కాలే యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్1) : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు చేవెళ్ల పార్లమెంట్ సీటును బహుమతిగా ఇవ్వాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్‌లో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షత అసెంబ్లీ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి చేవెళ్ల మిగతా 3లో


మాట్లాడుతున్న సబితాఇందారెడ్డి..

# యువత స్వయంకృషితో ఎదగాలి

## జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు దశరథ్ నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01): యువత స్వయంకృషితో ఎదగాలని కడ్తాల్ జడ్‌పిటిసి సభ్యులు, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో నేనావత్ శివ నూతనంగా ఏర్పాటుచేసిన జెసిబి శాస్త్ర ఎంటర్‌ప్రైజెస్ షాపును స్థానిక నాయకులతో కలిసి ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మాట్లాడుతూ యువత ఎవరికోసమో ఎదురు చూడకుండా స్వయంకృషితో ఎదిగి కుటుంబానికి అండగా నిలువాలని సూచించారు. స్వయంకృషితో వ్యాపారం మొదలుపెట్టి అంచలంచెలుగా ఎదగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఆనంద్, మాజీ సర్పంచ్‌లు ముదివెంటి సులోచనసాయిలు, హరిచంద్ నాయక్, రాములునాయక్, తులసిరామ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భీక్యనాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యనాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు మాజీ వార్డు సభ్యులు శ్రీను, భీమన్, శ్రీను, శంకర్, నాయకులు వీరయ్య, నర్సింహ్మా, రాజు, ప్రేమ్, ప్రశాంత్, శీను, లక్ష్మణ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## తుల్జాభవానీ అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01): తుల్జాభవానీ అనుగ్రహం చేకూరి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సామరస్యం పెంపొందించేందుకు దోహదం చేసే భక్తిభావాలు, దైవచింతన ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో సోమవారం తుల్జాభవానీ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, కాంగ్రెస్ నేత జవహర్‌లాల్ నాయక్‌లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్‌నాయక్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తులసీరాంనాయక్, రామునాయక్, శేఖర్‌గౌడ్, ఉత్సవకమిటి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# నవోదయలో మెరిసిన సురిగి తన్మయిశ్రీ

## చిన్నారిని అభినందించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ దంపతులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన సురిగి శేఖర్, శివలీల దంపతుల కుమార్తే సురిగి తన్మయిశ్రీ ఈ యేడాది జనవరి 20న దేశవ్యాప్తంగా నిర్వహించిన జవహర్ నవోదయ విద్యాలయ 2024 ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సీటును సాధించి టాపర్‌గా నిలిచింది. ఈ మేరకు మాల్ పట్టణంలోని సెయింట్ స్టీఫెన్ హైస్కూల్‌లో 5వ తరగతి పూర్తిచేసిన తన్మయిశ్రీ ఆదివారం వెలుబడిన నవోదయ ఫలితాల్లో ప్రత్యేక ప్రతిభను కనబరిచి టాపర్‌గా నిలువడంతో సోమవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలు తన్మయిశ్రీ ని ప్రశంసించి ఆమె తండ్రి సురిగి శేఖర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, సురిగి శివ తదితరులు పాల్గొన్నారు.

# జీవోల ప్రకారం సభ్యత్వాలు ఇవ్వాలి హైకోర్టు న్యాయవాదుల వాదన





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలలో ముదిరాజ్ మత్స్యకార్మికులకు నూతన సంఘాలు ఏర్పాటు కాకుండా మరియు సభ్యత్వాలు ఇవ్వకుండా జాప్యం చేస్తూ వివిధ కారణాలతో సభ్యత్వలను నిరాకరిస్తూ వస్తున్న దానిపై హైకోర్టులో నేడు సీనియర్ న్యాయవాది డిఎల్ పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ పక్షాన వాదనలు వినిపించడం జరిగిందని ముదిరాజ్ సంఘం తలకొండపల్లి మండలాధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ అన్నారు. ఈ రోజు హైకోర్టులో డి ఎల్ పాండు ముదిరాజ్, వేదవికాస్ ముదిరాజ్, చంద్రశేఖర్ ముదిరాజ్, శ్రీకాంత్, రాజశేఖర్ నాయక్, భార్గవులు జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బల్ల సత్తయ్య ముదిరాజ్, గుండ్లపల్లి శ్రీనివాసు ముదిరాజ్, గౌడుగు శ్రీనివాస్ ముదిరాజ్ వేసిన కేసుతోపాటు, మరో నలభై కేసులును హైకోర్ట్ వచ్చే సోమవారం తీర్పు వెలువరించనుంది. (చెప్పనుంది)సహకార చట్టం, ప్రభుత్వ జీవోలు 98, 74, 6, 4 ల ప్రకారం ముదిరాజు మత్స్య కార్మికులకు న్యాయం జరగాలని కోర్టును కోరడం జరిగినది. ముదిరాజు గంగపుత్ర పక్షాన వాదనలో విన్న కోర్ట్ 08-4-2024 (సోమవారం) రోజు తీర్పులు ఇచ్చేందుకు నిర్ణయించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని ముదిరాజుల వృత్తి రక్షణ కోసం, ప్రభుత్వ జీవోలకు అనుగుణంగా నూతన మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఏర్పాటు మరియు సభ్యత్వాలు ఇచ్చేందుకు గాను ముదిరాజ్ మత్స్యకార్మికుల పక్షాన వాదించిన న్యాయవాదులు అందరికీ ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ జాతి ప్రయోజనాలు, అభివృధికి హర్నిశలు ఎప్పటికప్పుడు వెన్నంటి ఉంటున్న ముదిరాజ్ పేద్దలందరికీ ముదిరాజ్ మత్స్యకారులందరి తరపున తలకొండపల్లి ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు బోల్ల యాదగిరి ముదిరాజ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం







తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : మండల పరిధిలోని చీపునంతల గ్రామంలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ట శ్రీశ్రీశ్రీ శివ, నంది, గణపతి, సుబ్రహ్మణ్య, శ్రీ సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, శిఖర దేవత మూర్తుల యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం దేవాలయంలో ప్రాణప్రతిష్ట, అష్ట బలి, మహాబలి హరణం, పూర్ణాహుతి, కుంబాభిషేకాలు, గో దర్శనం, దర్పణ దర్శనం, భక్తులకు దేవతల ప్రథమ దర్శనం, హారతి, వేద ఆశీర్వచనం, బ్రాహ్మణ సత్కారం, స్వస్తి వాచకం, తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు జరుగుతుండడంతో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు వందలాదిగా హాజరై ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసి ఉప్పల వెంకటేష్, కడ్తాల్ జెడ్పిటిసి దశరత్ నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ యడ్మసత్యం, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డిలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, కర్తల జడ్పిటిసి దశరథ్ నాయక్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ హెడ్మ సత్యంలను శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జనార్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ కోశాధికారి సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరోత్తం రెడ్డి, కార్యదర్శి బత్తుల బాల కుమార్ గౌడ్, కార్యవర్గ సభ్యులు తిరుపతిరెడ్డి, నాగోజి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి జోదయ్య అశోక్ గౌడ్ సంపత్, వెంకటేష్, నరసింహ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు వెంకటయ్య, జగన్ రెడ్డి, రాజు, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయకస్వామి ఆలయంలో వైభవంగా ధ్వజారోహణం

## అందుగుల రంగనాయకస్వామి ఆలయంలో ఈనెల5వర కు బ్రహ్మోత్సవాలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : మాడ్గుల మండలం అందుగుల, కూభ్యతాండ గ్రామపంచాయతిల శివారులోని భూదేవి, రంగనాయక స్వామి ఆలయంలో సోమవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఆలయనిర్వాహకులు, ఉత్సవకమిటి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. మార్చి 31నుండి ఈ నెల 5వరకు నిర్వహించే ఉత్సవాలను పురస్కరించుకొని స్వామివారి ఆలయాన్ని రంగు రంగుల విద్యుద్దీపాలు, పచ్చటి తోరణాలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం 7గంటలకు ధ్వజారోహణం, గరుడధ్వజ ప్రతిష్ట, ప్రధాన మంత్రహోమము, విష్ణుసహస్ర నామ, పారాయణం, హోమ కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదే విధంగా ఈనెల 2న ఉదయం 7గంటలకు తిరుమంజనము, హోమం, పూర్ణాహుతి, సాయంత్రం వాహనసేన, ఎదురుకోళ్ళు కార్యక్రమాలు, 3న ఉదయం నుండి హోమాలు, తీర్ధప్రసాద వితరణ, మధ్యాహ్నం 12-30గంటలకు స్వామివారి కళ్యాణోత్సవం, అనంతరం ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని ఉత్సవనిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా ఈనెల 4న ఉదయం 7గంటలకు రథోత్సవం, 5న ఉదయం నుండి హోమాలు, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, తీర్ధప్రసాద వితరణలతో పాటు సాయంత్రం 5గంటల నుండి పుష్పయాగం, దేవతోద్వాసన, ధ్వజారోహణము, సప్తావర్ణం, పవళింపుసేవ కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ధ్వజారోహణ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# చెన్నై సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024



మణికొండ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01) ః షటిల్ మాస్టర్ బ్యాడ్మింటన్ అకాడ మిలో జరిగిన తమిళ నాడు ఓపెన్ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024లో యు9 గర్ల్స్ సింగిల్స్ విభాగంలో సాన్వి లట్టాల అద్భుతమైన ఆటతీరుతో ఆకట్టుకుంది. సెమి ఫైనల్ మ్యాచ్‌లో తనీషా అగర్వాల్‌లో మీద గెలిచి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్‌లో రియా మీద పోరాడి గెలుచుకుంది. ఈ సందర్భంగా విజేతలకు కంబాయ్ స్పోర్ట్స్ వారు ట్రోఫీ మరియు సర్టిఫికేట్‌తో పాటు గోల్డ్ కాయిన్ మరియు బ్యాడ్మింటన్ కిట్ బ్యాగ్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ చైర్మన్ మరియు హెడ్‌కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ సాన్వి లట్టాల భవిష్యతులో ఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కొరారు. ఈ వేసవిలో ఎప్రిల్ 10 నుండి సమ్మర్ క్యాంప్ పెడుతున్నామని అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని అన్నారు.

### పోస్టల్ బ్యాలెట్ కోసం

# దరఖాస్తు చేసుకోండి

*మొదటిపేజీ తరువాయి...*

అయితే ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ మే 13 న నిర్వహించే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం కల్పించబడదని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్ బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, నోడల్ అధికారి కృష్ణ రెడ్డి, చేవెళ్ళ ఎఆర్ఓ సాయిరాం, అత్యవసర సర్వీసుల పరిధిలోకి వచ్చే వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పక్కా ప్రణాళికతో త్రాగునీటి సరఫరా

*మొదటిపేజీ తరువాయి...*

మేర ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రం లేని కారణంగా రైతులు ప్రైవేట్ కు తక్కువ ధరకు ధాన్యం విక్రయిస్తున్నారనే మాట రావద్దని సీఎస్ స్పష్టం చేశారు. నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని, ఈ అంశంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మన రైతుల వద్ద నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చెక్ పోస్టులను అప్రమత్తం చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా ,టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి ఎస్ అన్నారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలనిసిఎస్ పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో త్రాగునీటి సౌకర్యం, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకుని రావడం, అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదుల మైనర్ మేజర్ మరమ్మత్తులు తరగతి గదులకు విద్యుత్ సౌకర్యం కల్పన వంటి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారుపాఠశాలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రతి మండలంలో పనుల పర్యవేక్షణకు ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ నియమించాలని , క్షేత్రస్థాయిలో మరో సారి పాఠశాలలను తనిఖీ చేసి పక్కగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎస్ అన్నారు. ప్రతి మండల స్థాయిలో పాఠశాల మౌలిక వసతుల కల్పన పై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు ,ఎంపీడీవో , పాఠశాల నిర్వహణ కమిటీ లో ఉన్న స్వశక్తి మహిళా సంఘాల తో వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ,అన్నారు.ఎండల తీవ్రత రోజు రోజుకు కు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వడ దెబ్బల వల్ల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, ఇప్పటికే ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలు నమోదు అవుతున్నాయని, ఏప్రిల్ , మే నెలలో ఇదే స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని సిఎస్ తెలిపారు. వడదెబ్బ తగిలిన వారికి అవసరమైన ప్రథమ చికిత్స సత్వరమే అందేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని, ఉపాధి హామీ పనులను ఉదయం పూట నిర్వహించాలని, ఉపాధి హామీ పనుల నిర్వహణ సమయంలో కార్మికులకు అవసరమైన మీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అన్నారు . వడ గాల్పులు వీస్తున్న నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అత్యవసరం ఉంటేనే ప్రజలు బయటకు రావాలని, బయటకు వస్తే అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, వడ గాల్పులు గురైన వ్యక్తులకు వెంటనే అవసరమైన ప్రథమ చికిత్స చేసి సమీప ఆసుపత్రికి తీసుకుని వెళ్లాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు జారీ చేశారు వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, డి పి ఓ జయసుధ,డీఈఓ రేణుక దేవి, రాజేశ్వర్, సుగుణ బాయి,డీ.ఎం.హెచ్.ఓ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి

*మొదటిపేజీ తరువాయి...* పోలింగ్ విధులు నిర్వహణ పై ట్రైనర్స్ కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో ఎన్నికల నిర్వహణలో భాగంగా శిక్షణా పోలింగ్ రోజు నిర్వహించే విధుల పట్ల, ముఖ్యంగా ఇ.వి.ఎం. యంత్రాల పనితీరు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని,బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వి.వి. ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో అమర్చడం, మాక్ పోలింగ్ నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్ అధికారుల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశాన్ని తెలుసుకొని ఉండాలని, ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లో సూచించిన విధంగా మొత్తం పోలింగ్ సామాగ్రిని సేకరించుకోవాలని, ఫారములు, కవర్స్, మెటీరియల్స్, ఇవిఎం యంత్రాలలో క్లోజ్, రిజల్టు, క్లియర్ వ్యవస్థలపై, వీవీప్యాట్ లో 7 సెకన్లలో వచ్చే స్లిప్స్ పై అవగాహన పొందాలని, పోలింగుకు ముందు మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ సమయంలో కనీసం 50 ఓట్లు వేయాలని, నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటింగు గోప్యత నిబంధనలపై అవగాహన పెంచుకోవాలని, బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. పోలింగ్ సందర్భంలో వచ్చే టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, టెస్ట్ ఓట్లపై అవగాహన పెంచుకోవాలని, పోలింగ్ పూర్తయిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో క్లోజ్ బటన్ పోలింగ్ ఏజెంట్ల ముందు చేసి డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. పి ఓ డైరీ,17-అ లో పోలింగ్ వివరాలు ఎలాంటి తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. చూపులేని దివ్యాంగ ఓటర్లు సహాయకుడితో ఓటు వేసేందుకు ఫామ్ 14-ం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్ లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలని తెలిపారు. ఎన్నికల విధులలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, అందుకోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, మీరందరూ పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు ఫారం-12 ఆ ద్వారా వివరాలు ఇవ్వాలని, మీకు ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం సంబంధించిన అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా మీరు ఓటు వేసే సౌకర్యం కల్పించడం జరిగిందని, అందుకు గాను స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. వికారాబాద్ నియోజకవర్గం లో 2,3 తేదీలలో బాయ్స్ జూనియర్ కళాశాల నందు, పరిగి నియోజకవర్గం లో 2,3 తేదీలలో జిల్లా పరిషత్ బాయ్స్ స్కూల్ నందు, తాండూర్ నియోజకవర్గం 3,4 తేదీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు, కొడంగల్ నియోజకవర్గం లో 3,4 తేదీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పిఓలు, ఎపిఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్స్, అసెంబ్లీ స్థాయి ట్రైనర్స్ కు శిక్షణ, అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పిసిఇఓ సుధీర్,కార్మిక శాఖఅసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస రావు, ఎన్నికల విభాగం శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ సీటును కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలి



*మొదటిపేజీ తరువాయి...*

అసెంబ్లీలో 33వేల మెజార్టీ తీసుకురావాలని తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ 96 కులాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చారని, ఆలాంటి వ్యక్తిని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కేసీఆర్ నియమించడం చాలా సంతోషమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్, బీజేపీలకు ప్రతికారం తీర్చుకోవాలన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రత్నంలాటి నాయకులు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంట్ కట్ అవుతుంటే కేసీఆర్ బాధపడుతున్నారని, రాజకీయాల కోసం ప్రజలను ఇబ్బందులు పెట్టొద్దని తమతో కేసీఆర్ చెప్పేవారన్నారు. 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటి గొప్ప పథకాలు తెచ్చిన కూడా కేసీఆర్ ఎం చేశాడని అనడం సిగ్గు చెటన్నారు. తెలంగాణ పదం పిలిచినప్పుడల్లా కేసీఆర్ గుర్తుకొస్తారని తెలిపారు. కండువా కప్పుకొని పార్టీకి మోసం చేయొద్దని, పార్టీకి అండగా ఉండాలని, కష్టాకాలంలో పార్టీని కాపాడుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కు 60 లక్షల సైన్యం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి సీఎం హోదాగా ఫిల్ అవుతలేదన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు ఏం చేశారని, బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలు పెంచినందుకు బీజేపీకి ఓటు వేయాలా...బీజేపీకి ఓటు వేస్తే ప్రజలు మరోసారి మోసపోతరన్నారు. అనంతరం అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ..చేవెళ్ల ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని, మీరందరూ ఆశీర్వాదించి కారు గుర్తుకు ఓటు వేసి చేవెళ్ల ఎంపీగా గెలిపించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేవెళ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలన్నారు. కార్యకర్తలు కష్టపడి పని చేయాలని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ మోసపురిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభివాణిదేవి, దయానంద్‌గుప్త, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, డీసీఎంఎస్ చైర్మెన్ పి. క్రిష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజు, ఆయా మండలాల మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, అధ్యక్షులు, ఎంపీపీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తికోసం తండ్రి గొంతు కోసిన కొడుకు

- బీరోలులో ఘటన
- కేసు నమోదు చేసిన పోలీసులు
- చికిత్స కోసం గాంధీకి తరలింపు



వికారాబాద్ లో ప్రథమ చికిత్స పొందుతున్న అంతయ్య

కోటపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 01)ః ఆస్తికోసం కన్న తండ్రి గొంతు కోసిన సంఘటన కోటపల్లి మండలం బీరోలు గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి కోటపల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కోటపల్లి మండలం బీరోలు గ్రామానికి చెందిన తాండ్ర రమేష్ తాగుడుకు బానిసై తన తండ్రి తాండ్ర అంతయ్య పేరు పైన ఉన్న భూమిని పూర్తిగా అమ్మి వేసినాడు. అందులో తండ్రి అనీత్తయ్య గత కొంత కాలం నుండి పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ మంచం పైనే ఉంటున్నాడు. ప్రతినిత్యం తాగే కొడుకు రమేష్ తాగుడుకు డబ్బులు లేక చివరికి ఇల్లు అమ్మేందుకు తన తండ్రితో గత కొన్ని నెలల పాటు గొడవలు పడుతూనే ఉన్నాడు. ఇల్లు అమ్ముతే మనం రోడ్డుపైన పడతాము వద్దు కొడుకా అంటూ తన కొడుకుకు గత కొన్ని రోజులుగా ఒప్పించే ప్రయత్నం చేసిన తాగుడుకు బానిసైన కొడుకు ఏమాత్రం వినకుండా ఇక తన తండ్రిని చంపితేనే నాకు ఇల్లు అమ్మి జల్సాలు చేయొచ్చని అనుకున్న కొడుకు రమేష్ సోమవారం మంచం పైన ఉన్న తన తండ్రి గొంతును కత్తితో కోశాడు. ఆ సమయంలో అంతయ్య అరుపులు కేకలు వేయగా... ఇరుగు పొరుగువారు వచ్చేసరికి కొడుకు పారిపోయాడు. రక్తపు మడుగులో కొట్టుమిట్టాడుతున్న అంతయ్యను చికిత్స నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. అంతయ్య భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు రమేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోటిపల్లి ఎస్సై స్రవంతి తెలిపారు.



తండ్రి గొంతు కోసిన కొడుకు రమేష్.

# ఉపాధి హామి పథకంలో రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానం సాధించడం గర్వకారణం

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01)ః ఈ సంవత్సరం జిల్లా లో ఉపాధి హామీ పథకం క్రింద అన్ని ప్యారా మీటర్స్‌ను క్లియర్ చేసి స్టేట్ లో ప్రథమ స్థానాన్ని సాధించడం జిల్లా కు గర్వ కారణమని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అభినందించారు. సోమవారం టే లికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ... ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టే పనులు పక్కా ప్రణాళిక తో ముందుకెళ్లాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులలో కూలీల సంఖ్య ను పెంచుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని, గ్రామ పంచాయతి పనులలో లేబర్ సమీకరణ చేస్తూ పద్ధతి ప్రకారం పనులు చేపడితే అనుకున్న లక్ష్యం చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో త్రాగునీటి సమస్య రాకుండా చూసే బాధ్యత పంచాయతీ సెక్రటరీ, మండల స్పెషల్ అధికారులదే నని, వేసవి ని ద్రుష్టి లో ఉంచుకొని గ్రామాలలో ప్రజలకు, జంతువులకు త్రాగు నీరు సరఫరా అయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశించారు.లేబర్ మొబిలైజేషన్ తక్కువ ఉన్ను గ్రామాలలో ఎన్ ఆర్ ఇ జి ఎస్ పనులు మానిటరింగ్ చేసే ఒక వ్యక్తి ని ప్రతి హ్యాబిటేషన్ కు



ఏర్పాటు చేసి పనులు చేయించాలన్నారు. లేబర్ తక్కువ ఉన్న గ్రామాలపై ద్రుష్టి పెట్టి గ్రూప్ ఏర్పాటు చేసి లేబర్ సమావేశాలు నిర్వహించి అంచనా ప్రకారం ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచి గ్రామానికి ఉపయోగపడే పనులను 100 శాతం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్బంగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా పంచాయతీ సెక్రటరీలు చూడాలని అన్నారు. టెలి కాన్ఫరెన్సులో డిఆర్‌డిఏ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ ,ఏంపిడిఓలు ఏపిఓలు సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డికి మద్దతు తెలిపిన బీజేఎంసీ రజక సంఘం నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని రజకులంతా చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ రజక సంఘం నాయకులు అన్నారు. సోమవారం బీజేఎంసీ రజక సంఘం తరపున చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఆయనకు తమ మద్దతును ప్రకటించారు. అనంతరం రజక సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో నిలిచిన రంజిత్‌రెడ్డికి అండగా నిలుస్తామని వివరించారు.

## ఉద్యోగ విరమణ పొందిన ముక్కగాళ్ల సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపిన బ్యాంకు సిబ్బంది




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : నీతి నిజాయితీగా బ్యాంకు వినియోగదారులకు సేవలందించి నాటి ఆంధ్ర బ్యాంకు నుంచి నేటి యూనియన్ బ్యాంక్ వరకు 36 సంవత్సరాలు తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ముక్కగాళ్ల సత్యనారాయణకు బీజేఎంసీ కార్పోరేషన్ వినియోగదారులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం సన్‌సిటీలోని యూనియన్ బ్యాంకులో సూర్యనారాయణకు సహ ఉద్యోగులు పదవీ విరమణ సందర్భంగా శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మంచినీటి సమస్యకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు



జల్ పల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : వేసవికాలం దృష్ట్యా జల్‌పల్లి మున్సిపాలిటీలో మంచినీటికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న, మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదులు చేయొచ్చని కమిషనర్ అల్లూరి వాణిరెడ్డి ప్రజలను కోరారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జల్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 733087 7393ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపల్ పరిధిలో మంచినీటికి సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న ప్రజలు వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని కమిషనర్ సూచించారు.



చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ రంజిత్‌రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కిస్మత్‌పూర్ మాజీ వార్డు సభ్యులు నవీన్ ముదిరాజ్, నాయకులు నాగుల నరేందర్, సదానంద్‌లు కలిసి సన్మానిస్తున్న దృశ్యం.

మేజర్‌న్యూస్, గండిపేట్,

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమే

### ఎంఎంసి మేయర్, డిప్యూటీ మేయర్ల తోపాటు కమిషనర్ చంద్రశేఖర్ గుప్తా

బాలాపూర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : ఏ ప్రభుత్వ ఉద్యోగి కైనా పదవీ విరమణ సహజమే అని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దుర్గా, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డితో పాటు కమిషనర్ చంద్ర శేఖర్‌గుప్త అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ కనకదుర్గ కాన్ఫరెన్స్ హాల్ ఎం ఎం సి కార్యాలయంలో పట్టణ ప్రణాళిక అధికారిగా బాధ్యతలు నిర్వహించే పి దేవానంద్ వారి వీధుల నుండి పదవి విరమణ పొందిన అనంతరం సోమవారం వీడ్కోలు చేస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పోరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్లతోపాటు కమిషనర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.... ప్రతినిత్యం ఎన్నో సవాళ్లతో కూడుకున్న వృత్తిలో భాగంగా వారు కార్పొరేషన్ చేసిన సేవలు మరువలేనివని అభినందనలు తెలిపారు. వారి శేష జీవితం సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. దేవానంద్ మాట్లాడుతూ... 1987 సంవత్సరం నుంచి సర్వే ఇన్స్పెక్టర్ తో మొదలైన అంచలంచెలుగా టౌన్ ప్లానింగ్ అధికారిగా దాదాపు 21 మున్సిపాలిటీలలో పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎక్కడ పోయిన ప్రజాప్రతినిధులు కార్పొరేషన్ అధికారులు నియమ నిబంధనలు పాటిస్తూ నాకు అనుకూలంగా ఉంటూ నేను వారికి అనుకూలంగా ఉంటూ జీవనాన్ని గడిపాను ఎలాంటి ఇబ్బందులు ఎక్కడ కలగలేదని, అందరి సహ సహకారాలు అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేషన్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ బి.చంద్రశేఖర్, ఎస్సీ ఆంజనేయ ప్రసాద్, ఆర్వో అంజన్ రెడ్డి, మేనేజర్ వెంకట్ రెడ్డి, ఏఈఈ శ్రీనివాసులు, కార్యాలయ విభాగ అన్ని విభాగాల సిబ్బంది, మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యం

### – యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్



ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన నవోదయ విద్యాలయ, ఆల్ ఇండియా సైనిక్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. నవోదయ విద్యాలయ, సైనిక్ విడుదల చేసిన ఫలితాల్లో తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎ. బాలరాజ్ తెలిపారు. మొత్తం యూనివర్సల్ కోచింగ్ సెంటర్ నుంచి 8 మంది విద్యార్థులు సాయిశశివర్ధన్, సాయిసృజన్, సాత్విక్, సహస్ర, సాత్విక, హర్షిత్, పల్లవి, హర్షవర్ధన్, వీరంతా ఉత్తమ ప్రతిభ కనబరిచి, సీట్లు సాధించారు. అదే విధంగా ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ కి 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. వీరంతా కార్పొరేట్ కోచింగ్ సెంటర్ విద్యార్థులతో పోటీపడి మరీ సీట్లు సాధించారని యూనివర్సల్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ బాలరాజ్ పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు ప్రతిభా కనబడటం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేస్తూ అన్ని విధాలుగా విద్యార్థులను ప్రోత్సహిస్తూన్నామని చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే ఉద్దేశంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. గత 4 సంవత్సరాల నుండి తమ యూనివర్సల్ కోచింగ్ సెంటర్ ను నడిపిస్తున్నామని అన్నారు. అనంతరం నవోదయ విద్యాలయ, ఆల్ ఇండియా సైనిక్ ఫలితాల్లో సీట్లు సాధించిన 18 మంది విద్యార్థులను ఆయన అభినందించారు. సీట్లు సాధించిన తల్లిదండ్రులు హాజరై సంతోషం వ్యక్తం చేశారు.

# నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం






జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : జల్‌పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో గల క్రీడా ప్రాంగణం నిరుపయోగంగా మారింది. యువత క్రీడల్లో రాణించేలా ప్రతి గ్రామ, మున్సిపాలిటీలో గత ప్రభుత్వం తెలంగాణ క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేసింది.యువత క్రీడల్లో రాణిస్తే,దేహదారుఢ్యంతో పాటు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆలోచనతో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాలు ఇప్పుడు నిరుపయోగంగా మారాయి. జల్ పల్లి మున్సిపల్ అధికారులు క్రీడా ప్రాంగణంలో కనీస వసతులు,చుట్టూ ఫెన్సింగ్ కూడా ఏర్పాటు చేయలేదు.దానికి తోడు కాలనీకి దూరంగా క్రీడ మైదానం ఉండటంతో యువత ఎక్కువగా ఆసక్తి చూపకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. క్రీడా ప్రాంగణంలో ఒక్కరోజు కూడా ఏ ఒక్క క్రీడా నిర్వహించిన దాఖలు లేవు.సంబంధిత అధికారులు,ప్రజాప్రతినిధుల సమన్వయ లోపంతో అనువైన స్థలం ఎంపిక చేయకపోవడంతో అలంకారప్రాయంగా మారాయి. నివాస ప్రాంతాలకు సుదూరంగా క్రీడ ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో యువత, విద్యార్థులు, క్రీడాకారులు వాటిని ఉపయోగించుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. ఉదయం సాయంత్రం నడిచేందుకు సాధారణ ప్రజలు కూడా దూరం అవడంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. ప్రాంగణం చుట్టూ మొక్కలను నాటి పెంచాల్సి ఉండగా అవి నామమాత్రంగా మారాయి. నాటిన మొక్కలు ఎండి గుంతలు దర్శనమిస్తున్నాయి. కనీసం సేద తీరేందుకు ప్రజలు కూర్చోవడానికి కూడా వీలు లేకుండా బల్లలు విరిగిపడి ఉన్నాయి.అధికారులు, ప్రజా ప్రతినిధులు క్రీడా ప్రాంగణాన్ని పట్టించుకోని కనీస వసతులు కల్పించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్దాలని కోరుతున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.

# వేసవికాలంలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- మండల అధికారులకు అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు జారీ
- మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం కలుగొద్దు
- యాచారంలో అడిషనల్ కలెక్టర్ అకస్మిక పర్యటన



యాచారం, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : గ్రామాలలో ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిభ సింగ్ యాచారం మండల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం యాచారం మండలంలో అకస్మాత్తుగా పర్యటించారు. గునుగల్ (ఇంద్రానగర్ కాలనీలో). గాండ్లగూడ. యాచారంలో తాగునీటి సమస్యను పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలం ఎక్కువగా ఉండటం వలన గ్రామాలలో నీటి సమస్య తప్పకుండా వస్తుందన్నారు. వాటిని ఎలా పరిష్కరించుకోవాలో గ్రామ సిబ్బంది తోపాటు మండల అధికారులు పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు. గ్రామాలలో బోరుబావునీళ్లు మరియు మిషన్ భగీరథ త్రాగునీరు సప్లై లో మార్పులు తీసుక రాకపోతే సమస్యలు ఏర్పడతాయి. అధికారుల పాలనలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సురేష్. డి.ఈ రాజు. మిషన్ భగీరథ ఆర్‌యు డబ్ల్యు ఏ ఈ రజిత. యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి. డిఎల్‌పిఓ సాధన. యాచారం ఎంపీఓ ఉమారాణి. సెక్రటరీ తిరుపతయ్య పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్‌ను ప్రతీ ఒక్కరూ పాటించాలి

## రాజకీయ పార్టీల నాయకులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ సమావేశం



అఖిల పక్షం నాయకులతో మాట్లాడుతున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 1): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ప్రతీ ఒక్కరూ పాటించాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. సోమవారం కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, షెడ్యూల్‌ను అనుసరించి రాబోయే ఎన్నికల నేపథ్యంలో అన్నీ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియామావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు రాజకీయ నాయకులు సహకరించాలని కోరారు. సమావేశంలో కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, దుద్యాల, మద్దూర్ మండలాల తహసీల్దార్‌లు బి.విజయ్‌కుమార్, పద్మావతి, సి.విజయ్‌కుమార్, దానయ్య, మహేశ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్‌లు సురేశ్‌కుమార్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్



నాగిరెడ్డిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 1): ప్రభుత్వ మద్దతు ధర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. సోమవారం బొంరాస్‌పేట్ మండలంలోని నాగిరెడ్డిపల్లి రైతు వేదిక దగ్గర వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలో ఇప్పటి వరకు 122 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 8 మండలాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించగా మిగతా మండలాల్లో ఏప్రిల్ 4న పూర్తి స్థాయిలో కేంద్రాలను ప్రారంభిస్తామన్నారు. రబీ 2023-24 సంవత్సరానికి 1,93350 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం వచ్చే అంచనా నేపథ్యంలో అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.

వరి ధాన్యం క్వింటాలు ఏ గ్రేడ్ రకానికి రూ.2203, కామన్ గ్రేడ్ రకం రూ.2183గా ధర నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సుగుణబాయి, జిల్లా అధికారి రాజేశ్వర్, సివిల్ సప్లై అధికారి లక్ష్మణ్, డిప్యూటీ తహసీల్దార్ రవి, మండల వ్యవసాయ శాఖ అధికారి తిప్పేస్వామి, నాగిరెడ్డిపల్లి వ్యవసాయ విస్తరణ అధికారిణి రేణుక, వీవోఏ రాంచంద్రయ్య, మహిళా సంఘం అధ్యక్షురాలు సంగీత రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలి

## ప్రొఫెసర్ కోదండరాంకు టీవీవీ నాయకుల వినతి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 1): ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు రవీందర్‌గౌడ్, గౌరారం గోపాల్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రొఫెసర్ కోదండరాంను వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. 2022, 2023 సంవత్సరాల్లో ఎస్ఎస్‌సీ స్పాట్ విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు అందించాలన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, సమగ్ర శిక్షలో పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతీ నెలా మొదటి తేదిన వేతనాలు అందించాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను ఏప్రిల్ 23వ తేదిన రిలీవ్ చేయాలని కోరారు. విద్యాసంవత్సరం ప్రారంభం వరకు ప్రతీ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలని, ఖాళీగా ఉన్న పోస్టుల్లో విద్యావలంటీర్‌లను నియమించాలన్నారు.



# నీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## • జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



బిటిఎస్‌లోని పంప్ హౌస్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01)ః వేసవిలో మంచి నీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలో త్రాగునీటి సరఫరాపై వివిధ కాలనీలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు త్రాగునీటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోరేవెల్స్, చేతిపంపులను మరమ్మతులు చేపట్టే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. మున్సిపల్ పరిధిలోని బిటిఎస్ కాలనీలో పర్యటించి గ్రామంలో పర్యటించే క్రమంలో సంప్ హౌస్ ను పరిశీలించారు. ఎక్కడ కూడా మురుగునీరు లేకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అదనపు కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్‌లు వున్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎస్‌కేఆర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

మర్పల్లి,మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01)ః మర్పల్లి మండల పరిధిలోని పట్లూర్ గ్రామంలో బేగరి పద్మమ్మ అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం రాత్రి మృతి చెందింది. గ్రామస్తుల ద్వారా అట్టి విషయం తెలుసుకున్న ఎస్ కే ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సనగారి కొండల్ రెడ్డి పద్మమ్మ అంత్యక్రియలకు రూ.5 వేలు పంపగా స్థానిక ఎంపీటీసీ స్వప్న సురేష్ సోమవారం గ్రామస్తుల తో కలిసి మృతురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్, లాలు, నిరంజన్, రాజు, శ్రీకాంత్, దిలీప్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## • అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



కెరెల్లి గ్రామంలో పంచాయతీ సెక్రటరీని వివరాలు అడుతున్న అదనపు కలెక్టర్‌రాహుల్ శర్మ



ధారూర్, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 01)ః వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల పరిధిలోని కేరెల్లి,ఎబ్బనూర్ గ్రామాలను సందర్శించి బోరు బావులు,చేతి పంపుల పనితీరు పై క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.( తాగునీటి సరఫరాపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.నీటి సరఫరాకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు.గ్రామంలో నీటి సరఫరా పైప్ లైన్‌లో లీకేజీలు ఉంటే వెంటనే బాగు చేయించాలన్నారు.ప్రజలకు త్రాగు నీటికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా బోరు బావులు, చేతి పంపులను ఎప్పటికప్పుడు మరమ్మత్తులు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.గ్రామంలో ఎక్కడ మురుగు నీరు నిలువ ఉండకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆయన తో పాటు జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఎంపీడీవో నరసింహులు, ఎంపీఓ షఫీ ఉల్లాఖాన్, పంచాయతీ కార్యదర్శులు రేఖ గౌడ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 01)ః కుల్కచర్ల మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిపిఎం సుగుణా బాయి, డిఎస్ఒ రాజేశ్వర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్వింటాలు ఏ గ్రేడ్ ధర రూ 2203, కామన్ గ్రేడ్ 2183 గా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకొని మరియు చెత్త తాలు వేరు చేసి తేవాలని మధ్య దళారులకు ధాన్యం అమ్మకూడదు అని తెలిపారు. సెంటర్ నిర్వాహకులు వచ్చిన ధాన్యం ను జాగ్రతగా చూసి తీసుకోవాలని తీసుకున్న ధాన్యంను వర్షాలకు తడవకుండా చూసుకోవాలని రైతులకు ఇబ్బంది కలగ కుండా చూసుకోవాలని చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రామ్మూర్తి, ఎంపిడిఓ రామకృష్ణ నాయక్, ఏపీఎం శోభ, సీసీ వెంకటయ్య, వివోఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్రా యాత్రికులకు సన్మానం



ఉమ్రా యాత్రికులను సన్మానించిన మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 1): కొడంగల్ పట్టణానికి చెందిన ఏకే.యూసుఫ్, షాకీర్ ఖాద్రీ ఉమ్రా యాత్ర చేసి తిరిగి రావడంతో మైనారిటీ నాయకులు సన్మానించారు. సోమవారం స్థానిక మక్కా మస్జీద్‌లో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో వారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఆసిఫ్‌ఖాన్, ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## ఫిరంగి నాలాను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



శంషాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01) : శంషాబాద్ మండల పరిధిలోని చూదర్‌గూడ గ్రామంలో ఫిరంగి నాలా అన్యాక్రాంతమౌతుందని చదర్‌గూడ గ్రామస్తులు ఇటీవల సంబదిత అధికారుల, రెవెన్యూ అధికారులను కలిసి దీనిపై చర్యలు తీసుకోమని రాతపూర్వకంగఫిర్యాదు చేశారు. గత మూడు రోజులుగా ఈ అంశంపై వార్తా పత్రికల్లో వరుస కదనాలు ప్రచురిమౌతున్నా... అధికారులు ఎలాంటి స్పందన లేకుండ వ్యవహరించడంపై చూదర్‌గూడ గ్రామస్తులు మండిపడుతున్నారు. ఈ సందర్భంగా చౌదర్‌గూడ గ్రామస్తులు నీరటి మల్లేశ్, పొగాకు సిద్దు, ఎపూరి పవన్‌లు మాట్లాడుతు... గ్రామంలో ప్రభూత్వ భూములు కబ్జాకు గురౌతున్నాయి రియల్ దు ండగులు పిరంగినాలాను పూర్చేస్తున్నారని ఎమ్యార్వోకి, నీటిపారుదల అధికారులకు ఫిర్యాదు చేసి నాలుగు రోజులౌతున్నా ఇంత వరకు అధికారులు స్పందించకపోగా ఎలాంటి చర్యలు చేపట్టక పోడాన్ని ఎలా చూడాలని ప్రశ్నించారు. అధికారులేమైనా భూ మాఫియాతో ఆమ్యామ్యాలు, ముడుపులకు లాలూచి పడుతున్నారనాఅని మాకు అనుమానం వస్తుందన్నారు. కావున ఇప్పటికైనా చౌదర్‌గూడ ఫిరంగినాలాను ఎమ్మార్వో, సంబందిత నీటిపారుదల ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి ఫరంగినాలను అన్యాక్రాంతం కాకుండ చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అధికారులు ఒకవేళ స్పందించకపోతే జిల్లా కలెక్టరుకి ఫిర్యాదుచేసి ఆంధోళనకు దిగుతామని వారు హెర్చరించారు.

## బాలికతో అసభ్య ప్రవర్తన, కేసు నమోదు

మణికొండ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01) : మణికొండ మున్సిపల్‌లోని నెమలి నగర్‌లో ఓ బాలికతో అసభ్యంగా ప్రవర్తించి తల్లిదండ్రులపై దాడి చేసిన సంఘటన నర్సింగ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం నెమలి నగర్‌లో నివాసం ఉండే నాయికి రాముడు కుమార్తెను కిరాణం షాపుకి పంపగా అక్కడే ఉన్న ఆకతాయిలు సురేష్ బాలికపై బకెట్‌తో వాటర్ పోస్తూ హోలి రోజు తప్పించుకున్నావ్ ఇప్పుడు ఎక్కడ వెళ్తావ్ అంటూ అసభ్య కరంగా మాట్లాడడంతో వెంటనే ఆ బాలిక వచ్చి తన త ండ్రికి చెప్పగా వెంటనే ఆ సంఘటన స్థలానికి వెళ్లి అక్కడే నీరు పోసిన సురేష్‌ని నిలదీయడంతో మాటా మాటా పెరిగి సురేష్ మరియు ఆయన స్నేహితులు ప్రవీన్ బాలిక తల్లిదండ్రులపై పిడుగుద్దులతో పాటు బాలిక తండ్రి మెడపై గాయం చేయడంతో వెంటనే నార్సింగ్ పోలీసులకు పిర్యాదు చేశారు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సురేష్ మరియు ప్రవీన్‌ను అరెస్టు చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## వైభవంగా అలువేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01): కందుకూరు మండలం నేదునూరు గ్రామంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం అలువేలుమంగ,పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామీ కల్యాణోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. పురోహి తులు వట్టెపల్లి రామశర్మ బ్రాహ్మణోత్తముల వేద మంత్రోచ్చరణల మధ్య కల్యాణ తంతు నయన మనోహరంగా ప్రారంభమైంది. అలువేలుమంగ పద్మావతి అమ్మవార్ల నడుమ కల్యాణ వెంకటేశ్వరుడు చూడ ముచ్చటగా దర్శనమిచ్చారు. మహిళలు తలంబ్రాలతో కల్యాణానికి వచ్చారు. ధర్మకర్త కాసుల అంజిరెడ్డి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం నిర్వహింగా గ్రామస్తులు సంపూర్ణ సహకారములు అందించారు. మహోత్సవంలో సోలిపేట అమరేందర్‌రెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి,కొత్తకాపు ప్రభాకర్‌రెడ్డి,చందా భాస్కర్, కొత్తకాపు ప్రభాకర్‌రెడ్డి, నామని చంద్ర ప్రకాష్, సోలి పేట రంగారెడ్డి, బానాల జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య, గోశాల నిర్వహకులు, భక్తులు భారీ సంఖ్యలో కల్యాణాన్ని తిలకించి స్వామీ వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం : మన్నే జయేందర్ ముదిరాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : చేవేళ్ళ పార్లమెంట్‌లో ఉన్న బీసీలు అందరం ఏకమై, వారి ఐక్యతకు పాటుపడ్డ చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్ కోరారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ... ప్రజలతో మమేకం అయిన మంచి మనసున్న వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ అని, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఎమ్మెల్సీగా ఈ ప్రాంతానికి సేవ చేశారని బడుగుబలహీన వర్గాల గొంతుకగా జ్ఞానేశ్వర్ వాణి పార్లమెంట్‌లో వినిపించేలా కృషి చేద్దామన్నారు. నాడు కేసీఆర్ చలవతో కొండా విశ్వేర్‌రెడ్డికి పార్లమెంట్ అభ్యర్థి అవకాశం కల్పించే పార్లమెంట్ పంపితే పార్టీకి ద్రోహం చేసిన పార్టీ నుండి వెళ్లి పోయారని అన్నారు. నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోతే ప్రస్తుతం ఎంపీ కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్ళాడన్నారు. నాడు ఈ ప్రాంత ప్రజలకు పరిచయం లేని రంజిత్‌రెడ్డిని ఎంపీగా గెలిపించు కున్నామని, రెండు సార్లు కారు గుర్తుపై గెలిచిన వారు ఇప్పుడు ప్రత్యర్థులుగా నిలిచారన్నారు. ఈ ప్రాంత ప్రజల ఓటు గెలిచిన వారికి సమాధానం చెప్పటానికి సిద్ధంగా ఉండాలన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ పథకాలు అమలు చేసిన కేసీఆర్‌కు చేవేళ్ళ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలుపించుకుని బహుమతి ఇద్దామన్నారు. గత ఎంతో కాలంగా ఈ ప్రాంత ప్రజలతో సన్నిహిత సంబంధాలు, సుదీర్ఘ రాజకీయ అనుభవం, అన్ని వర్గాలకు ఆప్తుడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభివృద్ధికి కృషి చేసిన కాసానిని ఎంపీగా గెలుపించుకోవాలని జయేందర్ పేర్కొన్నారు.

## క్రీడాపోటీలు స్నేహభావం పెంపుకు దోహదం : కొమ్ము కృష్ణ



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : క్రీడాపోటీలు యువతలో స్నేహభావం పెంపుకు, దేహదారుడ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయని నందిగామ ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ అన్నారు. క్రీడాకారులంతా గెలుఓటములను సమానంగా స్వీకరించాలని, గెలిచిన వారు ఆనందంతో ఆగిపోకుండా, ఓడినవారు కృంగిపోకుండా మరింత పట్టుదలతో ముందుకుసాగి జాతీయ, అంతర్జాతీయస్థాయిలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. నందిగామ మండల కేంద్రంలో సోమవారం అంబేద్కర్ ప్రీమియర్ లీగ్-4 (ఏపీఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఏర్పాటుచేశారు. ఈ టోర్నమెంట్‌కు ఎంపిటిసి సభ్యులు కొమ్ము కృష్ణ ముఖ్య అతిధిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం తగిన తోడ్పాటునందించి వారి ఎదుగుదలకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. క్రీడాకారులంతా అందివచ్చిన అవకాశాలను సద్వినీయోగం చేసుకొని పుట్టిపెరిగిన సొంత గ్రామాలకు గుర్తింపు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, నాయకులు కొమ్ము వెంకటయ్య, చెన్నగళ్ల నర్సింహ్మ, ఏకుల అంజయ్య, దార సురేష్, శివగల్ల సుమన్, ఏకుల రవి, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వమత సమానం... మన అభిమతం కావాలి : సబితారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 01) : అన్ని మతాల సహనం మన అభిమానం కావాలని రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్గూడ మాజీ ఎంపీటీసీ స్థానిక కార్పొరేటర్ సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సౌభాగ్య కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ.... రంజాన్ సమయంలో సూర్యాస్తమయం సమయంలో ప్రతిరోజు జరిగే భోజనం ఇఫ్తార్ విందుగా పిలువబడునని అన్నారు. ముస్లిం సోదరీమణులు నిష్ట నియమాలతో కూడుకున్న జీవన విధానం అది. తెల్లవారుజామున భోజనం చేసిన తర్వాత ఆ రోజంతా ఉపవాసం ఉండే భక్తులు సాయంత్రం సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమిస్తారు, తెల్లవారుజామున ఆహారం తీసుకోవడాన్ని సహార్ అని సాయంత్రం ఉపవాస ప్రతిదీక్ష విరమణలో తీసుకునే ఆహారాన్ని ఇస్తారగా పేర్కొంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కార్పొరేషన్ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు , వివిధ విభాగాల సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుపై అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) మండలంలోని అగర్‌మియా గ్రామ పంచాయతీలో సోమవారం ఓటుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్షురాలు కవిత, సీసీ రాజబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వీఏవో శశికళ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధి తన వంతు సహకారం అందిస్తా

### షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01) : శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందజేసేందుకు కృషిచేస్తానని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ వివరించారు. సోమవారం కొందుర్గు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి పాత దేవాలయం ప్రాంగణంలో సింగిల్‌పీస్ బోరు మోటరును చేవెళ్ళ కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు ప్రారంబించారు. అనంతరం దైవ దర్శనానికి వచ్చే భక్తులకు కోసం త్రాగునీరు అందించారు. దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి గోవర్ధన్‌గౌడ్, మల్లేష్, బోయ నర్సింహులు రాములు గౌడ్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలి

### – జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్



ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01): లోక్ సభ ఎన్నికల్లో విధులు జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులకు సూచించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల సమీపంలో శ్రీ ఇందు ఇంజనీరింగ్ కళాశాలలో పిఓ, ఏపీఓ ల శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రాబోయే లోక్ సభ ఎన్నికలు సజావుగా జరగడానికి అధికారులు అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఈవీఎం వాడకంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పేర్కొన్న. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంతరెడ్డి, పిఓలు, ఏపీవోలు పాల్గొన్నారు.

## కేజ్రీవాల్‌కు మద్దతుగా ఢిల్లీ తరలిన ఆప్ నేతలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, అరవింద్ కేజ్రీవాల్ కి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ఆప్ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో మార్చ్ 31న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి వెళ్లిన తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ... ఈడీలతో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చాలని చూస్తే రానున్న లోక్సభ ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి దేశవ్యాప్తంగా ప్రజలు బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

## గీతం స్కాలర్ చిద్విలాస్ కూరపాటికి పీహెచ్‌డీ

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ సెర్చ్, హై దరాబాద్ లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి చిద్విలాస్ కూరపాటిని ,డాక్టరేట్ వరించింది.'క్రోమోన్ డెరివేటివ్ల సంశ్లేషణ: భవిష్య క్యాన్సర్ నిరోధక కీమోథెరఫీ పద్ధతి అభివృాఎద్ధి, జీవ మూల్యాం కనం' అనే అంశంపై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ సరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ జి.రాంబాబు శనివారం విడుదల చేసిన ప్రకటనలో' ఈ విష యాన్ని వెల్లడించారు..ఈ పరిశోధనలో, జీవశాస్త్రపరంగా మరుకెన్న సహజ ఉత్పత్తి అయిన పొంగరోటిన్ ఉత్పత్తికి నూతన సింథటిక్ మార్గాన్ని కనుగొనడమే గాక స్పిరో-క్రోమోన్ హెడ్రా క్సిమిక్ యాసిడ్ డెరివేటివ్ ను రూపొందించి, సంశ్లేషణ చేసినట్టు తెలిపారు. హెచ్ డీఏసీ-6, 8 ఎంజెమైలకు వ్యతిరేకంగా వాటి జీవసంబంధ కార్యక లాపా లను విశ్లేషించారన్నారు. నానోమోబార్ సాంద్రతలలో ఈ ఎంజెమ్ లపై గణనీ యమైన నిరోధక ప్రభావాలను ప్రదర్శించే మూడు సమ్మేళనాల ఆవిష్కరణకు దారితీసినట్టు తెలియజేశారు. విద్విలాస్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్‌ఎ సబ్బాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సెర్చ్ ఇన్ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజు, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిప తులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించి... వారి భవిష్యత్తు తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం బండారి లేఅవుట్, రోడ్ నెంబర్ -3బీ కమ్యూనిటీ హాల్ నందు హమారా కిడ్స్ 6వ వార్షికోత్సవ వేడుకకు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పిల్లలు నిర్వహించిన పలు సాంస్కృాఎతిక కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుభవం కలిగిన ఉపాధ్యాయలతో మంచి విద్యను అందిస్తున్న హవూరా కిడ్స్ స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు చదువుతో పాటు, ఆట పాటలతో క్రమశిక్షణతో మెదిలి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన హమారా కిడ్స్ స్కూల్ డైరెక్టర్ పదమజా అమర, ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయ బృాఎందానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు ఆనంద్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రంగస్థలానికే కీర్తి కిరీటం తెలుగు నాటకం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃప్రపంచ రంగస్థలానికే కీర్తి కిరీటం వంటిది తెలుగు నాటకం అని పలువురు కళాభిమానులు, పెద్దలు కొనియాడారు. సమాజాన్ని జాగృతం చేయడంలో నాటకానిది ఒకనాడు కీలక పాత్ర అని వారు పేర్కొన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకొని గత శుక్రవారం అలకాపురిలోని శృంగేరి జగద్గురు శంకరాచార్య సంస్థానం దక్షిణామ్నాయ శ్రీ శృంగేరి పీఠం, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ అలకాపురి శంకరమఠంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రహ్మశ్రీ ముదిగొండ శంకర శర్మ హాజరై తెలుగు పద్య నాటక వైభవాన్ని కీర్తించారు. ఈ సందర్భంగా వారు నూతన హార్మోనియం ప్రారంభిం చారు. సౌత్ సెంట్రల్ రైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ సి. రామక్రిష్ణ ప్రసంగిస్తు తెలుగు నాటక అభివృద్ధికి పలువురు కళాకారులు చేసిన సేవలను కొనియా డారు. సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచ రంగస్థల దినోత్సవానికున్న ప్రాముఖ్యతను ప్రపంచ వ్యాప్తంగా నాటకరంగ పుట్టుపూర్వో త్తరాలను విశదీకరించారు. సభలో ఆలయ ధర్మకర్త కె.వి. శ్రీనివాస్, కవి, రచయిత యం. బాలగంగాధరయ్య, వనస్థలిపురం రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షులు పంపన వెంకటేశ్వర్‌రావు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ భార్గవ్ కళా నాట్య మండలి వారు శ్రీ కృష్ణ రాయ భారము నాటకంలోని ముఖ్య ఘట్టాన్ని ప్రదర్శించారు. నాటక ప్రదర్శనలో శ్రీ కృష్ణుడుగా మల్లా వెంకటరమణ, అర్జునుడుగా బి. నారాయణస్వామి, దుర్యోధనుడుగా అచ్చంపేటకు చెందిన పెర్మల వేదవ్యాస వెంకటేశం నటించగా, పులిగడ్డ మంగపతిరావు సంగీతాన్ని, భాపనపల్లి పరమేశ్వర్ మేకప్‌ను సమకూర్చారని నిర్వాహకులు తెలిపారు. ఈ నాటకాన్ని బి. నారాయణస్వామి నిర్వహించగా, మల్లాది శ్రీ సాయి హరీష్ సహకారాన్ని అందించారు.

# కొత్తగా ఎన్నికైన పోలీసులకు శిక్షణ కాలం ఎంతో విలువైనది

### జిల్లా ఎస్పీ కోటి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి ఎన్.కోటిరెడ్డి



సమావేశంలో పాల్గొన్న శిక్షణ పొందుతున్న మహిళా పోలీస్ సిబ్బంది

వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 01)ః తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమిలో శిక్షణ పొందుతున్న 280 మంది మహిళా ఎస్సిటిపిసి అభ్యర్థులు ఫంక్షనింగ్ అఫ్ డీపీవో - మెయింటనెన్స్ రికార్డ్ విషయం పైన శిక్షణ కోసం సోమవారం వికారాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అభ్యర్థులతో సమావేశమై మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు శిక్షణ కాలంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా క్రమశిక్షణ, ఏకగ్రాతతో శిక్షణ లో చెప్పే విషయాలను నేర్చుకోవాలన్నారు. పోలీస్ అధికారులకు శిక్షణ కాలం చాలా విలువైనదని, ఎవ్వరు ఇట్టి సమయాన్ని వృధా చేయకుండా శిక్షణలో చెప్పే విషయాలను శ్రద్దగా నేర్చుకోవాలన్నారు. శిక్షణ కాలంలో నేర్చుకున్న ప్రతి ఒక అంశం సర్వీస్ కాలంలో ఉపయోగపడుతుందని చెప్పారు. అభ్యర్థులకు ఏదైనా విషయంలో అనుమానం ఉంటే అధికారులకు అడిగి తెలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎ జోతిర్మని, ఎఆర్ డిఎస్పి వీరేషం, టిఎస్పిఎ డిఎస్పిలు కృష్ణ, రవీందర్ రాజు, ఆర్ఐలు డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అలియాబాద్ చౌరస్తా వద్ద చలివేంద్రం

### ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో దాహార్తి తీరుస్తుంది... కంఠం కృష్ణారెడ్డి





శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్, 01) : మండల పరిధిలోని అలియాబాద్ చౌరస్తా వద్ద సోమవారం అమృత చలివేంద్రాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకుడు, గ్రామ మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి ప్రారంభించారు. శ్రీరామ ఆటో యూనియన్ ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఎండాకాలం దృశ్య ప్రయాణికులకు చలివేంద్రం ఎంతో దాహార్తి తీరుస్తుందని అన్నారు.రాజీవ్ రహదారిపై నుండి వివిధ గ్రామాల్లోకి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం చలి కేంద్రన్ని ఏర్పాటుచేసిన కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించి కార్యక్రమంనకు హాజరు అయినా ప్రయాణికులకు చల్లని మినరల్ వాటర్ ను వారికీ అందించారు. ప్రతి వేసవికాలంలో ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని శ్రీరామ ఆటో యూనియన్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాదె వెంకటేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు గొలుసుల కరుణాకర్, మాజీ అధ్యక్షుడు తాడెం యాదగిరి, రసినఫిక్, శ్రీనివాస్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# చీర్యాలలో రెడ్డి సంఘం భవనం ప్రారంభం

### ముఖ్య అతిథులుగా హాజరైన సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మి నారాయణ





కీసర,మేజర్ న్యూస్:రెడ్డిల హక్కుల సాధన కోసం రెడ్డి బిడ్డలందరు ఐక్యత్యతో ముందుకుపోవాల్సిన అవసరం ఎంతైన ఉందని సింగిరెడ్డి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. కీసర మండలంలోని చిర్యాల్ గ్రామంలో రెడ్డి భవన ప్రారంభోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. భవన స్థల దాత సింగిరెడ్డి కృష్ణా రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవంకు ముఖ్య అతిథిలుగాసింగిరెడ్డి లక్ష్మా రెడ్డి, మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణలు హాజరై ప్రారంభించారు.

నేడు మారుతున్న కాలంలో రెడ్డిలందరు ఐక్యంగా ఉండి ఆర్థికంగా, రాజకీయంగా బలంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో చిర్యాల్ గ్రామ మాజీ సర్పంచ్ తుంగ ధర్మేందర్, మాజీ ఉపసర్పంచ్ జిల్లాల తిరుమల రెడ్డి,బండారు నీలం రెడ్డి,పిఏసీఎస్ డైరెక్టర్ రామిడి శ్రీనివాస్ రెడ్డి సింగిరెడ్డి అంజిరెడ్డి, జంగా రెడ్డి,సంజీవ రెడ్డి, హన్మంత్ రెడ్డి, కొండల్ రెడ్డి, రామిరెడ్డి, మల్లా రెడ్డి, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పాపి రెడ్డి, రెడ్డి సంఘ నేతలు తదితరులు పాల్గొన్నారు.